ప్రజాశక్తి

గురువారం 18 సెప్టెంబర్ 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

దంచికొట్టిన వాన

- ఒంగోలులో గంట పాటు కుండపోత
- పిడుగు శబ్దానికి బాలుడు మృతి
- చెరువులను తలపించిన ప్రధాన రహదారులు
- శివారు కాలనీలోకి చేరిన వర్షపు నీరు
- ఇబ్బందులు పడిన నగర ప్రజలు



భారీవర్షానికి చెరువును తలపిస్తున్న ఒంగోలులోని బికె అపార్ట్‌మెంట్స్ నుంచి భాగ్యనగర్ వరకు వెళ్లే రోడ్డు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో బుధవారం ఒంగోలు నగరంలో వర్షం దంచికొట్టింది. సుమారు గంట పాటు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన కుండ పోత వర్షం కురిసింది. పిడుగు శబ్ధం తీవ్రతకు ఒంగోలు నగరం గాంధీ నగర్ 4వ లైన్‌లోని కంకణాల చందు(10) మృతి చెందాడు. భారీ వర్షం వల్ల ఒంగోలు నగరంలోని ప్రధాన రహదారులు చెరువులు తలపించాయి. వర్షపు నీటి వల్ల కాల్వల్లోని మురుగునీరు రోడ్లపైకి ప్రవహించటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. గంటపాటు కురిసిన వర్షానికి నగర ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు.

భారీ ఉరుములు, మెరుపులతో వర్షం కురియటంతో ఒంగోలు నగర ప్రజలు అల్లాడిపోయారు. ఉదయం 8.20 గంటలకు ప్రారంభమైన కుండపోత ▶ 2లో

ప్రభుత్వం కొనక..
ప్రైవేటు కంపెనీలతో కొనిపించలేక..

- నిరాశలో నల్లబర్లీ రైతులు
- రైతుల వద్ద ఇంకా నిల్వ ఉంది 42 వేల మెట్రిక్ టన్నులు



బాపట్ల వేర్ హౌస్ కార్పొరేషన్ గోదాంలో ఉన్న నల్లబర్లీ పొగాకును పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'రైతులు ఎలాంటి నిరాశకూ లోను కావొద్దు, ప్రభుత్వం రైతు పక్షం నిలిచి.. ప్రతి రైతూ పండించిన నల్లబర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని ప్రజాప్రతినిధులు, అధికారులు పదేపదే చెబుతూ వచ్చారు. కానీ రోజులు, నెలలు గడుస్తున్న కొద్దీ నల్లబర్లీ పొగాకు రైతుల కష్టాలు కొనసాగుతున్నాయే తప్ప అవి ఇప్పట్లో తీరే మార్గం కనిపించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రైతుల నుంచి నల్లబర్లీని కొనలేక పోయింది. ప్రైవేట్ కంపెనీలతో కొనిపించలేక పోయింది. దీంతో పొగాకు అమ్ముడుపోక, ఈ ఏడాది పంటల సాగు ఎలా చెయ్యాల్లో అర్ధం కాక రైతుల్లో ఆందోళన నెలకొంది.

గత వ్యవసాయ సీజన్‌లో నల్ల బర్లీ పొగాకుకు ధర బాగా ఉండటంతో ఈ ఏడాది రైతులు విస్తారంగా బర్లీ పొగాకును సాగు చేశారు. జిల్లాలో సాధారణ పొగాకు సాగు విస్తీర్ణం 17 వేల ఎకరాలు కాగా ఈ సీజన్‌లో 70 వేల ఎకరాల్లో పొగాకు సాగు చేశారు. సాగు ఖర్చులు పెరిగినా ఎంతో కొంత మిగులుతుందన్న ఆశతో అత్యధికులు నల్లబర్లీ సాగు చేశారు. కానీ రైతులు సాగు చేసిన నల్లబర్లీ పొగాకును కొనేందుకు ప్రైవేట్ కంపెనీల వారు ముందుకు రాకపోవడంతో రాష్ట్రప్రభుత్వం మొట్టమొదటి సారి మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లు చేపట్టింది. నల్లబర్లీ పొగాకు మొదటి గ్రేడు క్వింటాలు రూ.12 వేలకు తగ్గకుండా, రెండో గ్రేడు రూ.6 వేలు చొప్పున నేరుగా రైతుల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేయటం ప్రారంభించింది. రైతుల వద్ద మిగిలి ఉన్న బర్లీ పొగాకు మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని పదేపదే చెప్పారు.

రైతుల నుంచి ప్రభుత్వమే కొనుగోలు చేయటం వల్ల ప్రభుత్వంపై సుమారు రూ.300 కోట్ల పైబడి ఆర్థిక భారం పడనుందని చెబుతూ.. అయినా చివరి ఆకు వరకు కొంటామని చెప్పారు. జూన్ నెలలో మార్క్ ఫెడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు ప్రారంభించే నాటికి జిల్లాలో 74 వేల మెట్రిక్ టన్నుల పొగాకు రైతుల వద్ద ఉందని అంచనాలు వేశారు. బర్లీ పొగాకును ▶ 2లో

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజాభివృద్ధి

- కలెక్టర్ పి.రాజాబాబు
- స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కుటుంబంలో మహిళ ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు మహిళలు, పిల్లల ఆరోగ్యంపై దష్టి సారించి నిర్వహించనున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం ఒంగోలు జిజిహెచ్‌లో కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాతతో కలసి ప్రారంభించారు. తొలుత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రతిజ్ఞను చేయించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రుల్లో సాధారణ ఆరోగ్య పరీక్షలు, ▶ 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

బీచ్ ఫెస్టివల్
విజయవంతానికి పట్టిష్టమైన ఏర్పాట్లు

- జిల్లా అధికారులను ఆదేశించిన మంత్రుల బృందం



బీచ్ ఫెస్టివల్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు, కలెక్టర్, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్లలోని సూర్యలంక బీచ్‌లో ఈ నెల 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు బీచ్ ఫెస్టివల్ ను అద్భుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని మంత్రుల బృందం జిల్లా అధికారులను ఆదేశించింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి, మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్‌తో కూడిన మంత్రుల బృందం సూర్యలంక బీచ్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై సమగ్రంగా చర్చించి.. పలు ఆదేశాలను జారీచేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల అనుసంధానంగా నిర్వహించబడుతున్న నేపథ్యంలో ఈ వేడుకలను ఎంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ఫెస్టివల్ నిర్వహణ ద్వారా సూర్యలంక బీచ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా మంచి గుర్తింపు వచ్చేలా పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. పర్యాటకులు, సందర్శకులకు ఆహ్లాదం కలిగించే విధంగా క్రీడలు, క్రీడా సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. సాహస క్రీడలు, ఎగ్జిబిషన్, లేజర్ షో మరియు సాంస్కతిక కార్యకలాపాలు నిర్వహణకు తగు ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సాంప్రదాయ, ఆధునిక సాంస్కృతిక ▶ 2లో



బాపట్ల చేరుకున్న యుటిఎఫ్ రణభేరి జాతా

ఉపాధ్యాయుల సమస్యలపై
ఉద్యమించాల్సిన సమయమిదే..

- యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ హనుమంతరావు

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సమస్యలపై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ హనుమంతరావు అన్నారు. బుధవారం ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రణభేరి జాతా బాపట్ల చేరుకుంది. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచినా ఉపాధ్యాయులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యకూ చెప్పుకోదగ్గ పరిష్కారం లభించలేదన్నారు. విద్యారంగంలో సమస్యలు పరిష్కరించకపోగా.. ఉపాధ్యాయులను ▶ 2లో

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజాభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

గైనకాలజికల్ పరీక్షలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసి 25 లక్షల రూపాయల వరకు ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా వైద్య సేవలను అందిస్తుందని, 70 నుండి 80 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో జీవనం సాగిస్తుండటంతో గ్రామీణ ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొనేలా చూడాలని కలెక్టర్, వైద్యాధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, స్టేట్ నోడల్ అధికారి శ్యామల, జిజిహెచ్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్, ఒంగోలు ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ అశోక్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస నాయక్, ఐసిడిఎస్ పీడీ సువర్ణ, జిజిహెచ్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం కొనక.. ప్రైవేటు కంపెనీలతో కొనిపించలేక..

(మొదటిపేజీ తరువాయి)

ఐటీసీ, జీపీఐ సంస్థలు కలిపి 25 వేల టన్నులు, చిన్న కంపెనీలు 20 వేల టన్నుల చొప్పున కొనాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఉన్నతాధికారులు అప్పట్లో చెప్పడం జరిగింది. ఈ మేరకు 29 వేల మెట్రిక్ టన్నుల నల్లబర్లీని ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనాల్సి ఉంది.

ప్రైవేట్ కంపెనీల వారు సుమారు 20 వేల టన్నుల లోపులోనే పొగాకును కొన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా బుధవారం వరకు 7,900 మంది రైతుల నుంచి 12,200 మెట్రిక్ టన్నుల వరకు పొగాకు కొన్నారు. ఈ లెక్కల ప్రకారం ఇంకా రైతుల వద్ద సుమారు 42 వేల మెట్రిక్ టన్నుల పొగాకు నిల్వలు ఉన్నట్లు తెలుస్తోంది. మార్క్‌ఫెడ్ ద్వారా ఇప్పటివరకు రూ.90 కోట్ల విలువైన పొగాకు కొనగా దీనికి సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.20 కోట్ల వరకు జమయ్యాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదంటూ జిల్లా నుంచి పొగాకు కొనుగోలు లక్ష్యాన్ని రాష్ట్రప్రభుత్వం 13,600 మెట్రిక్ టన్నులకు కుదించింది. ఇప్పటికే జిల్లా పరిధిలో మార్క్ ఫెడ్ తీసుకున్న గోదాములు అన్ని నిండుకోవడంతో ప్రస్తుతం జిల్లాలోని పొగాకు రైతులు తెనాలి, పిడుగురాళ్ళ, గుంటూరుల్లో మార్క్‌ఫెడ్ తీసుకున్న గోదాముల వద్దకు తమ పొగాకు తీసుకెళ్లి అమ్ముకాలు జరుపుతున్నారు. ఈ నెలాఖరుకు జిల్లాకు నిర్ణయించిన లక్ష్యం 13,600 మెట్రిక్ టన్నుల పొగాకు కొనుగోలు పూర్తవుతుంది. మరి ఇంకా రైతుల వద్ద మిగిలి ఉన్న నల్లబర్లీ సంగతి ఏమిటనేది అర్థం కాని పరిస్థితి అయ్యింది. రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

దంచి కొట్టిన వాన

(మొదటిపేజీ తరువాయి)

వర్షం 9.20 గంటల వరకు కొనసాగింది. పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులు వెళ్లే సమయం కావటంతో వారంతా ఇబ్బందులు పడ్డారు.

పిడుగు శబ్దానికి బాలుడు మృతి

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో చాలా చోట్ల పిడుగులు పడ్డారు. ఒంగోలు నగరంలోని గాంధీనగర్ 4వ లైన్‌కు చెందిన కంకణాల చందు పిడుగు శబ్దం తీవ్రతకు భయపడి కుప్పకూలిపోయాడు. తల్లిదండ్రులు వెంటనే బాలుడిని ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. సమతానగర్‌లోనూ పిడుగు పడటంతో నూతన భవనం చివరి అంచున పెచ్చులు ఊడిపోయాయి.

చెరువులను తలపించిన రహదారులు

ఒంగోలు నగరంలోని ప్రధాన రహదారులు చెరువులను తలపించాయి. భారీ వర్షంతో మురుగునీటి కాల్వలు పొంగిపొర్లాయి. ఒంగోలు నగరంలోని కర్నూలు రోడ్డు, ఆర్టీసి బస్టాండ్, కొత్తపట్నం బస్టాండ్, లాయర్‌పేట సాయిబాబా గుడి, హౌసింగ్ బోర్డు కాలనీ, ప్రగతి కాలనీ, ధారావారితోట, మిరియాలపాలెం సెంటర్, మస్తాన్ దర్గా, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, గాంధీ రోడ్డు, కోర్టు సెంటర్, పివిఆర్ బాలికోన్నత పాఠశాల, పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల, కాపు కళ్యాణ మండపం, ప్రధాన రహదారులపై మురుగునీరు పొంగిపొర్లింది. దీంతో వాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా రహదారులపై ప్రయాణించే ప్రజలు సైతం మురుగునీటిలో నడవటానికి అవస్థలు పడ్డారు.

శివారు కాలనీల్లోకి చేరిన వర్షపు నీరు

ఒంగోలు నగరంలో సుమారు గంట పాటు భారీ వర్షం కురియటంతో శివారు కాలనీలలోకి వర్షపు నీరు వచ్చి చేరింది. కేశవరాజుకుంట, మోటూరి ఉదయం కాలనీ, బాలినేని భరత్ నగర్, దశరాజుపల్లె రోడ్డు, ఇతర శివారు కాలనీలోకి వర్షపు నీరు చేరటంతో అక్కడ నివాసం ఉండే ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు జెసిబిలు, మోటార్ల సహాయంతో వర్షపు నీటిని బయటకు పంపించారు. దీంతో ప్రజలకు కొంత మేర ఉపశమనం కలిగింది.

బీచ్ ఫెస్టివల్ విజయవంతానికి పటిష్టమైన ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాలు, బీచ్ క్రీడలు, సంగీతం, నత్య ప్రదర్శనలు, స్థానిక వంటకాలతో ప్రత్యేక ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతుందని, అందుకు తగ్గట్టుగా పటిష్టంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో సందర్శకులు ఈ బీచ్ ఫెస్టివల్‌కు హాజరయ్యే అవకాశం ఉన్నందున శాంతి భద్రతల విషయం పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి ఉంటుందన్నారు.

ఈ నెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూర్యలంక బీచ్‌ను సందర్శించనున్నారని, ఈ సందర్భంగా రూ.97 కోట్ల విలువైన అభివద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని, అందుకు తగ్గట్టుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రుల బందం ఆదేశించింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఈ బీచ్ ఫెస్టివల్‌కు విస్తత ప్రచారాన్ని కల్పించే విధంగా బాపట్ల జిల్లా కేంద్రంతో పాటు హైదరాబాదులో కూడా అవుడోర్ పబ్లిసిటీ కోసం విస్తత ఏర్పాట్లు చేయాలని, సోషల్ మీడియాను కూడా విస్తతంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మూడు రోజుల ఈ బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రుల బందానికి వివరించారు. పర్యాటక, సాంస్కృతిక శాఖలతో పాటు సంబంధిత అన్ని శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

ఉద్యమించాల్సిన సమయమిదే..

(మొదటిపేజీ తరువాయి)

సమాజంలో దోషులుగా చిత్రీకరించే పని జరుగుతోందన్నారు. ఉమ్మడి సర్వీసు రూల్సు సమస్యకు పరిష్కారం చూపకుండా ప్రభుత్వమే విద్యా వ్యవస్థను బలహీనపరిచిందన్నారు. విద్యాహక్కు చట్టం, ప్రపంచ బ్యాంక్ సాల్ట్ పథకం అమలు పేరుతో 3వ వంతు ప్రైమరీ స్కూళ్లు ఇప్పటికే సింగిల్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయన్నారు. సగంపైన హైస్కూళ్లు సింగిల్ సబ్జెక్ట్ టీచరు స్కూళ్లుగా తయారయ్యాయన్నారు. హైస్కూళ్లలో పని చేయాల్సిన స్కూలు అసిస్టెంట్లు సర్‌ప్లస్ పేరుతో క్లస్టరు టీచర్లుగా, ప్రైమరీ స్కూలు హెడ్మాస్టర్లుగా పనిచేయాల్సిన పరిస్థితులు కల్పించారని చెప్పారు. అంతర్ జిల్లా బదిలీలలో అవకాశమిచ్చినట్లే ఇచ్చి భార్యాభర్తలు ఒకేచోటకు చేరలేని పరిస్థితులు కల్పించారన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పాలకులకు పట్టడం లేదన్నారు. సెప్టెంబర్ 15 లోగా 5 దశలుగా పర్యటించి ఉపాధ్యాయులను ఉద్యమానికి సిద్ధం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. విజయవాడలో వేలాదిమందితో బహిరంగ సభ నిర్వహించి.. సమస్యల పరిష్కారానికి రణభేరి మోగిస్తామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సమస్యలపై యుటిఎఫ్ రాష్ట్ర శాఖకు మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జడ వినయ్‌కుమార్, అడుగుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పోయినవి

పెద్దదోర్నాల మండలం, పెద్ద దోర్నాల గ్రామానికి చెందిన పఠాన్ ఇర్ఫాన్‌ఖాన్, తండ్రి: మూసాఖాన్‌నకు చెందిన ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి. పదవ తరగతి సర్టిఫికెట్ రోల్ నెం: 2116135173, సివిల్ ఇంజనీర్ కోర్సుకు సంబంధించిన సర్టిఫికెట్ల నెంబర్లు: 2204161320, 2211086964. ఇంటి నుండి జిరాక్స్ తీయించుకునేందుకు కవర్‌లో ఉంచి తీసుకు వస్తుండగా జారి పోయినవి. వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరు.

పఠాన్ ఇర్ఫాన్‌ఖాన్,
సెల్: 9010252251,
పెద్దదోర్నాల.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)

I.P. No: 8/2024

గుంజి వెంకటేష్ ...... పిటీషనర్

Vs

జంపాని నరేష్ వగైరా ...... రెస్పాండెంట్లు

To

R3) గజ్జల శోభన్ బాబు S/o కృష్ణ 45years, ప్రైవేటు ఎంప్లాయ్, R/o చీరాల మండలం మరియు టౌన్, బాపట్ల జిల్లా.

పై నంబరు I.P లో పిటీషనర్ మీపై I.P దాఖలు చేయగా మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు కోర్టు మరియు పోస్టు నుండి నోటీసులు పంపించినప్పటికీ వాటిని మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈపత్రిక ప్రకటన ద్వారా జారీ చేసినారు. మీయొక్క హాజరు నిమిత్తం 03-11-2025 తేది వాయిదా అయి ఉన్నది. ఆరోజు మీరు పైకోర్టు ఎదుట ఉదయం 10.30 గంటలకు కోర్టు ఎదుట హాజరుకావలెను. మీరు గానీ, మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది. లేకున్నా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 03-11-2025

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

అద్దంకి ఇట్లు
తేది :17-09-2025 **షేక్ అబ్దుల్ జబ్బార్**
పిటిషనర్ తరపు న్యాయవాది
అద్దంకి, బాపట్ల జిల్లా

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

OS No : 415/2022

Between

చుండూరి సుబ్బారావు ....వాది

వర్సెస్

చుండూరు వెంకటేశ్వర్లు మరియు ఇతరులు ....ప్రతివాదులు

To

D2) చుండూరి వంశీకృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు, వయస్సు 32 సంవత్సరాలు, హిందూ,

D3) చుండూరి సతీష్ బాబు, తండ్రి వెంకటేశ్వర్లు, వయసు 30 సంవత్సరాలు , హిందూ,

పై ఇద్దరి నివాసం : కొంగరివారి పాలెం, పిడతల గుడిపాడు పోస్టు, సంతనూతలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన ప్రతివాదులైన D2,D3, లకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేదీ 25-09-2025కు వాయిదా వేసి యున్నారు కావున మీరు ఆరోజు ఉదయం గం10.30 నిమిషాల కు మీరు స్వయంగా గాని లేదా వకీలుగారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయును లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడనని తెలియజేయడమైనది

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు
కరవది రాఘవరావు
ఆరిగ శ్రీలక్ష్మి
అడ్వకేట్స్, ఒంగోలు

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)

I.P. No: 8/2024

గుంజి వెంకటేష్ ...... పిటిషనర్

V/s

జంపాని నరేష్ వగైరా ...... రెస్పాండెంట్లు

To

R5) గుంజి విజయ కృష్ణ S/o వెంకట్రావు 42 years, కరెంటు ఆఫీసు వెనుక, అద్దంకి టౌన్ మరియు మండలం, బాపట్ల జిల్లా

పై నంబరు I.Pలో పిటీషనర్ మీపై I.P దాఖలు చేయగా మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు కోర్టు మరియు పోస్టు నుండి నోటీసులు పంపించినప్పటికీ వాటిని మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా జారీ చేసినారు. మీ యొక్క హాజరు నిమిత్తం03-11-2025 తేది వాయిదా అయి ఉన్నది. ఆరోజు మీరు పైకోర్టు ఎదుట ఉదయం 10.30 గంటలకు కోర్టు ఎదుట హాజరుకావలెను. మీరు గానీ, మీతరపు వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది. లేకున్నా మీపరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 03-11-2025

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో//

అద్దంకి ఇట్లు
తేది :17-09-2025 **షేక్ అబ్దుల్ జబ్బార్**
పిటిషనర్ తరపు న్యాయవాది
అద్దంకి, బాపట్ల జిల్లా

ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.180/2024

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజారు బ్రాంచ్, ఒంగోలు .... వాది

Vs

సయ్యద్ రఫీ ..... ప్రతివాది

To

సయ్యద్ రఫీ తండ్రి రెహమాన్ వయస్సు 48 సంవత్సరాలు A.P.S.R.T.C డ్రైవర్., D.No.2-21, ముస్లిం బజారు, ఈతముక్కల గ్రామం, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా.

వాది దావా పరిహరములు రాబట్టుకొను నిమిత్తం మీపై పై నంబరున దావా చేయగా నోటీసు నిమిత్తం తేది: 26-09-2025 ఉదయం గం.10:30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా కానీ లేక వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

ఒంగోలు,
తేది : 17-09-2025. ఇట్లు
ముదివర్తి రాఘవరావు,
పెళ్లూరి వసుంధర,
మోటుపల్లి రేణుకా దేవి
అడ్వకేట్స్, సీతారాంపురం, ఒంగోలు.
సెల్ నెంబర్ 9490952792

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)

I.P. No: 8/2024

గుంజి వెంకటేష్ ..పిటిషనర్

Vs

జంపాని నరేష్ వగైరా ...... రెస్పాండెంట్లు

To

R4) N.లక్ష్మీనారాయణ S/o రమణయ్య కూరగాయల మార్కెట్ సెంటర్ కనిగిరి టౌన్ మరియు మండలం ప్రకాశం జిల్లా

పై నంబరు I.Pలో పిటీషనర్ మీపై I.P దాఖలు చేయగా మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు కోర్టు మరియు పోస్టు నుండి నోటీసులు పంపించినప్పటికీ వాటిని మీరు తీసుకోనందున శ్రీకోర్టు వారు ఈపత్రిక ప్రకటన ద్వారా జారీ చేసినారు. మీ యొక్క హాజరు నిమిత్తం 03-11-2025 తేది వాయిదా అయి ఉన్నది. ఆరోజు మీరు పైకోర్టు ఎదుట ఉదయం 10.30 గంటలకు కోర్టు ఎదుట హాజరుకావలెను. మీరు గానీ, మీ తరపు వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది. లేకున్నా మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలుసుకొనేది.

వాయిదా తేది : 03-11-2025

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో//

అద్దంకి ఇట్లు
తేది :17-09-2025 **షేక్ అబ్దుల్ జబ్బార్**
పిటిషనర్ తరపు న్యాయవాది
అద్దంకి, బాపట్ల జిల్లా

రక్తదాన ప్రాముఖ్యత తెలుసుకోవాలి

ప్రజాశక్తి-గిద్దలూరు

ప్రతి విద్యార్థి రక్తదానం ప్రాముఖ్యాన్ని తెలుసుకొని, ఆపదలో ఉన్నవాళ్లకు రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడాలని శ్రీ జీవన జ్యోతి డిగ్రీ కళాశాల డైరెక్టర్ కె జీవనజ్యోతిరెడ్డి అన్నారు. బుధవారం జీవనజ్యోతి డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన డైరెక్టర్ కె జీవనజ్యోతి రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మహాదానమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడేందుకు రక్తదానం చేయడానికి విద్యార్థులు ముందుండాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి క్యాడెట్లు, అధ్యాపకులు, విద్యార్థులు ఎన్‌సిసి వాలంటీర్లు, కళాశాల సిబ్బందితో కలిపి మొత్తంగా 36 మంది రక్తదానం చేశారు. మార్కాపురం జిజిహెచ్ వైద్యులు మమత, బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జి హబీబ్ ఖాన్ ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ముడియం కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్‌సిసి ఏఎన్ఓ వి నిరంజన్‌బాబు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

చీరాల పురపాలక సంఘము చీరాల

కార్యాలయపు ఆర్.ఓ.సి. నెం. 1051/2021/డి1. తేది.17.09.2025న

చీరాల పురపాలక సంఘము నందు గల వివిధ షాపు రూములను పబ్లిక్ హెల్త్ వాటర్ ట్యాంక్ కాంప్లెక్సు నందు గల షాపు రూములు, ఆర్.టి.సి కాంప్లెక్సు నందు గల షాపు రూములు ,అంబేద్కర్ షాపింగ్ కాంప్లెక్సు నందు గల షాపు రూములు, యన్ ఆర్ అండ్ పి.యమ్ న్యూ కాంప్లెక్సు నందు గల షాపు రూములు.ఏ యస్ ఆర్ కాంప్లెక్సు నందు గల షాపు రూములు మరియు ఎ ఆర్ యమ్ కాంప్లెక్సు నందు గల షాపు రూములు లీజుకు ఇచ్చుటకు తేది:- 24-09-2025న చీరాల పురపాలక సంఘము నందు టెండర్ కం బహిరంగ వేలం షరతులకు లోబడి నిర్వహించబడును. ఇతర వివరముల కొరకు అన్ని ప్రభుత్వ కార్యాలయముల నోటీసు బోర్డు నందు గాని చీరాల పురపాలక సంఘ కార్యాలయపు నోటీసు బోర్డు నందు ఉంచబడిన వేలం నోటీసు ద్వారా తెలుసుకొనవచ్చును. మరియు కార్యాలయ పని వేళలలో A1 గుమస్తా వారిని సంప్రదించగలరు.

ఇట్లు
సం//- కమిషనరు
చీరాల పురపాలక సంఘము

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రాధాన్యత

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి -కనిగిరి

పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు.కనిగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ -2025 కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణాలు సౌభాగ్యంగా నిలుస్తాయన్నారు. వారికి ఉచిత వైద్యపరీక్షలు, అవసరమైన మందులు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పారిశుధ్య కార్మికుల కషి వల్లే ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తున్నారని ఆయన ప్రశంసించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యమే మహాభాగ్యమని తెలిపారు. వారి సేవలు అపూర్వమైనవి తెలిపారు. అనంతరం సఫాయి మిత్రులు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పిపిఇ కిట్ల పంపిణీ, భద్రతా శిక్షణ, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఫణికుమార్, ఎఇ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్, టిపిఎస్ సువర్ణకుమార్, హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు, గుడ్ హెల్ప్ ప్రతినిధి రమేష్ బాబు, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి

కలెక్టర్‌ను కలిసిన బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-పొన్నలూరు

పారిశుధ్య కార్మికులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని డిపిఒ వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక ఉప్పలదిన్నె రోడ్డు బజారులోని బీసీ కాలనీ, ఎస్‌సి కాలనీలో ప్రతి ఇంటికి తిరిగి చెత్త సేకరణపై అవగాహన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని క్లాప్ మిత్రులకు సూచించారు. అనంతరం ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ వద్ద తడి చెత్తతో వర్మి కంపోస్ట్ తయారీని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి. సుజాత తెలిపారు. డిప్యూటీ ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, నీటి సంఘం అధ్యక్షుడు మండవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రమేష్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

బొబ్బూరి రమేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-సిఎస్.పురం

టిడిపి మండల అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మాజీ మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు బత్తుల వెంకటాద్రిని టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి తోట చిన్న, టిడిపి నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొర తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీ బండారు వెంకటరమణ, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపిపి

ప్రజాశక్తి-దొనకొండ

ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిపి ఉషారాణి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా సమీక్షించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. సమావేశంలో పాల్గొన్న ఎంపిటిసిలు, సర్పంచులు ప్రజల సమస్యలపై చర్చించక పోవటంతో సమావేశం గంటలోపే ముగిసింది. వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి మాట్లాడుతూ చందవరం నుంచి కొచ్చెర్లకోట మీదుగా బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. బస్ సౌకర్యం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆర్‌టిసి అధికారి విజ్ఞప్తి చేశారు. అరబస్తాన్ వీధిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు గూర్చి



మాట్లాడుతున్న ఎంపిపి ఉషారాణి

మండల కోప్షన్ సభ్యుడు గఫూర్ ఏఈ దృష్టికి తీసుకెళ్లాడు. ట్రాన్స్‌ఫార్మర్ మంజూరైందని త్వరలో ఏర్పాటు చేస్తామని ఎఇ వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ దావూద్, జడ్‌పిటిసి సుధాకర్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

18 నుంచి గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు

ప్రజాశక్తి-కొండపి

ఈనెల 18 నుంచి అక్టోబర్2 వరకూ గ్రామాలలో ఆరోగ్యవంతమైన మహిళా శక్తి వంతమైన కుటుంబాలపై ఆరోగ్యశిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రామాంజనేయులు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో స్వస్తినారి, స్వశక్తి పరివాక అభియాన్‌పై అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఈ ఆరోగ్య శిబిరాలలో స్పెషలైజేషన్ డాక్టర్లు మరియు ఆరోగ్య సిబ్బంది చేత స్త్రీలకు, పిల్లలకు వయస్సు పైబడిన వారికి కావలసిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాకల హైస్కూల్‌లో అధికారుల విచారణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ హైస్కూట్‌లో విద్యాశాఖ అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. ప్రజాశక్తిలో దినపత్రికలో 'అశ్లీల' బోధన..? అనే శీర్షితో వచ్చిన కథనంపై జిల్లా విద్యాశాఖ అధికారులు కదిలారు. జిల్లా కలెక్టర్ రాజాబాబును పోటికలపూడి జయరాం ఆధ్వర్యంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, మాలమహానాడు అధ్యక్షుడు ధారా అంజయ్య, పిల్లి మాల్యాద్రి, విసికె పార్టీ అధ్యక్షుడు ఆదినారాయణ, ఎఎం అధ్యక్షుడు కసుకుర్తి ఆగమన రాజు కలిసి పాకల హైస్కూల్‌లో చోటు చేసుకున్న విషయాలపై విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కథనంపై జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకష్ణ స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని కోరారు.



విద్యార్థులతో మాట్లాడతున్న అధికారులు

ఎంఇఒ కత్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అధికారులు పాకల జిల్లా పరిషత్ హైస్కూల్లో సందర్శించి అక్కడ విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడారు. విచారణకు వచ్చిన అధికారులు విద్యార్థులు అందరినీ ఒకే చోట విచారించడంపై అంతమంది విద్యార్థుల్లో ఎలా అంతర్గత విషయాలు బయటపెడతారనేది అక్కడ చర్చ సాగింది. ఇప్పటికే ఫోక్సో కేసు విషయంలో జిల్లా నుంచి వచ్చిన పోలీసులు విచారణ చేస్తున్నారు. విచారణ నిర్వహిస్తుండటంతో విద్యాశాఖ అధికారులు ఎప్పుడు ఎక్కడికి పిలుస్తారో అర్థంకావడం లేదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

ప్రజాశక్తి కథనానికి స్పందన

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

బైకును అడవి జంతువు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని పెద్ద మంతనాల సమీపంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మృతుడు పెద్ద మంతనాలకు చెందిన రాముడు(30) గా గుర్తించారు. రాముడు పెద్దదోర్నాల నుంచి పెద్ద మంతనాలకు బైకుపై వెళు తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతుడదికి భార్య, పిల్లలు ఉన్నారు. పెద్దదోర్నాల ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-దర్శి

దర్శి ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ విఆర్. సత్యనారాయణరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు గ్రామాలలో బెల్ట్ షాపులపై బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం గొలుసు షాపులు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. లంకోజనపల్లి గ్రామ సమీపంలో నరసింహారావు అను వ్యక్తి వద్ద నుండి 10 మద్యం బాటిళ్లు, మల్లేశ్వరి అనే మహిళ వద్దనుండి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో దర్శి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఖాసిం పీరా, ఎస్.శ్రీనివాసులు, సిహెచ్.సాయిబాబా, కె.శ్రీనివాసులు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం లారీ బోల్తా

ప్రజాశక్తి -మద్దిపాడు

రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీ బోల్తా కొట్టి షాపుల పైకి దూసుకెళ్లిన ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని గుండ్లపల్లి ఫ్లైఓవర్ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. వినుకొండ నుంచి చెన్నైకు రేషన్ బియ్యాన్ని లారీలో అక్రమంగా తరలిస్తున్నారు. ఘటనా స్థలం వద్దకు వెళ్లే సరికి అదుపు షాపుల పైకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా బియ్యం బస్తాలు చెల్లాచెదురుగా పడ్డాయి. లారీ రూ.15 లక్షల విలువైన 1200 బియ్యం బస్తాలు ఉన్నట్లు సమాచారం.

మండల విజిలెన్స్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ప్రతి నెలా వారి ఇంటికి వెళ్లి నిత్యావసర వస్తువులు, రేషన్ పంపిణీ చేయాలని తహశీల్దారు నాగుల మీర తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో మండల విజిలెన్స్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖకు సంబంధించి నిత్యావసర వస్తువుల పంపిణీ,అంగన్‌వాడీ కేంద్రాలల్లో వస్తువుల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం గురించి చర్చించారు. ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు చేరువవుతున్న పరిస్థితుల గురించి చర్చించారు. ప్రతి మూడు నెలలకొకసారి మండల విజిలెన్స్ కమిటీ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ తహశీల్దారు రాజేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కష్ణ చైతన్య, జూనియర్ అసిస్టెంట్ రసూల్, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, వార్డెన్ సురేంద్ర, రేషన్ షాపుల డీలర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రూ.10 వేల విరాళం అందజేత

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని వెంగళాయపల్లి పాఠశాల అభివృద్ధి కోసం అదే గ్రామానికి చెందిన ఏరువ చెంచయ్య రూ.10 వేల విరాళాన్ని అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణ రమణయ్య తెలిపారు. అదేవిధంగా చెంచయ్య పుట్టినరోజు సందర్భంగా మండల విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. . ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సంజీవి, శ్రీనివాసులు, గ్రామ సర్పంచి కరణం తిరుపతయ్య ఉపాధ్యాయులు మాధవరావు ,రంగనాయకులు విద్యా కమిటీ చైర్మన్ వీరాంజనేయులు వైస్ చైర్మన్. మాజీ విద్యా కమిటీ చైర్మన్ వాసు గోపిరెడ్డి లక్ష్మిరెడ్డి , విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి - అమృతలూరు

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి కె సాంబశివరావుకు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బి అగస్టీన్ మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా పంచాయితీ కార్మికులకు రూ.21వేలు వేతనం చెల్లించాలని కోరారు. పట్టణాల్లో కార్మికులు, గ్రామాల్లో కార్మికులు చేసే పనిలో తేడా లేదని, వేతనాల్లో తేడా ఎందుకని ప్రశ్నించారు. గ్రీన్ అంబాసిడర్లకు పంచాయతీ కమిషనర్ జూన్ 20న ఇచ్చిన ఆదేశాల ప్రకారం రు.4వేలు కలిపి రూ.10వేలు చెల్లి%శీ%చాలని కోరారు. కార్యక్రమంలో సుకుమార్, బాబురావు, సరోజినీ, కిరణ్, పోలయ్య పాల్గొన్నారు.


తారు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని ముప్పవరం - కొండమూరు తారు రోడ్డు పనులను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ముప్పవరం రోడ్డులోని పెట్రోల్ బంకు దగ్గర నుండి కొండమూరులోని పోలేరమ్మ గుడి వరకు 1.2 కిలోమీటర్లు పొడవు గల రోడ్డు రూ.45 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్లు మీకోసం సంస్థ ఎండి బొర్రెడ్డి ఓబులరెడ్డి తెలిపారు. ఈ రోడ్డు ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పిఆర్ ఎఇ గడ్డం హనుమంతరావు, కొండమూరు పంచాయతీ సర్పంచ్ బండి శివకుమారి, తెలుగుదేశం నాయకులు కాటా అంజయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - నగరం

స్థానిక బాల యేసు ఇంగ్లీష్ మీడియం స్కూలులో ఈనెల 4 నుంచి నిర్వహించిన ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జట్టు శిక్షణ పొందిన జట్టు అండర్ 19 బాల బాలికల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ టోర్నమెంటు ఈనెల 12 నుండి 14వరకు సత్యసాయి జిల్లా రామాపురంలో జరిగినట్లు, ఈ టోర్నమెంట్ బాలికల విభాగంలో ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల జట్టు విన్నర్స్ సాధించినట్లు హెచ్ఎం సిస్టర్ సజీవ, కరస్పాండెంట్ సిస్టర్ సునా తెలిపారు. విద్యార్థులను అభినందించారు. మొదటిసారిగా బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. తమ పాఠశాలలో చదువులతోపాటు ఆటల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆటలు విద్యార్థులను మానసికంగా, శారీరకంగా దృఢంగా చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ సెక్రటరీ వై శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ ఈ శివశంకర్, కోచ్ జోనా నాయక్, పాఠశాల పిఈటి గోపయ్య, స్కూల్ సెక్రెటరీ ఎస్కె మీరావలి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు హనుమంతరావు


చీరాల రణభేరి జాతలో యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - కర్లపాలెం

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తామని, ప్రభుత్వం బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను తొలగించాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు హనుమంతరావు డిమాండ్ చేశారు. స్థానిక ఐలాండ్ సెంటర్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి నిర్వహించారు. పీఆర్సీ కమిటీ నియమించాలని అన్నారు. పెండింగులో ఉన్న 4 డిఎ బకాయిలు చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వినయ్, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి ఎం వెంకటేశ్వర్లరెడ్డి, బివి శ్రీనివాస్, గణపతి రెడ్డి, ఇనకొల్లు పోలీసురావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పర్చూరు : ఉపాధ్యాయుల ఆర్థిక, విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ నాయకులు హనుమంతరావు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యా రంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రణభేరి జాతర గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బృందాలుగా ఏర్పడి గుంటూరు, కృష్ణ, ఉమ్మడి జిల్లాల్లో రణభేరి జాతర చేపట్టినట్లు చెప్పారు. రేపల్లె నుండి పర్చూరుకు చేరింది. ఈనెల 25న గుంటూరులో వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులతో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

చీరాల : ఆర్థిక, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం, అస్తవ్యస్తంగా ఉన్న పాఠశాల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం సరిదిద్దాలని, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ అధ్యక్షులు హనుమంతరావు అన్నారు. రేపల్లె నుండి బయలుదేరిన రణభేరి జాత చెరుకుపల్లి, కర్లపాలెం, బాపట్ల మీదగా చీరాల చేరుకుంది. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, వినయ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు పాపారావు, ఉపాధ్యక్షులు బిక్షాల బాబు, చీరాల, వేటపాలెం, చిన్నగంజాం, కారంచేడు మండలాల నాయకులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : యుటిఎఫ్ రణభేరి యాత్ర బుధవారం మార్టూరుకు చేరుకుంది. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు హనుమంతరావు కోరారు. ర్యాలీలు స్థానిక యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

పంగులూరు : రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి 15 నెలలైనా ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని, సమస్యలపై ఉపాధ్యాయ రంగం ప్రజలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం హనుమంతరావు కోరారు. ఆర్థిక, విద్యారంగ సమస్యలపై రణభేరి జాతా బుధవారం పంగులూరు చేరుకుంది. యుటిఎఫ్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు జి వినయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అడుసుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి యు .చెంచయ్య, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సుబ్బారావు, వి ఏడుకొండలు, స్వర్ణ వెంకట దుర్గా వరప్రసాద్, వడ్లమూడి వేణు బాబు, రావి శ్రీనివాసరావు, లక్ష్మీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పర్చూరులో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు


పంగులూరులో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

చేనేత బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఇవ్వవలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏపి కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. అక్టోబర్ 6, 7తేదీల్లో సత్తెనపల్లిలో జరగనున్న చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా బుధవారం సంఘం సభ్యత్వాలు చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు. సహకార సంఘాల్లో పనిచేస్తున్న చేనేత కార్మికుల త్రిఫ్ట్ ఫండ్, ప్రభుత్వ కంట్రిబ్యూషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేయాలని, నేత నేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించాలని, చేనేతపై జీఎస్టీ ఎత్తివేయాలని, సహకార సంఘాలకు రావాల్సిన బకాయిలు రూ.150 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దీపాల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బట్టు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.


సభ్యత్వం స్వీకరిస్తున్న చేనేత నాయకులు

'ఉచిత బస్సు' ప్రయాణం విజయవంతం

ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి - రేపల్లె

ఆగస్టు 15న రాష్ట్ర వ్యాప్తంగా మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం మహిళల విశేష ఆదరణతో విజయవంతమైందని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోను ఆయన బుధవారం సందర్శించారు. డిపో, గ్యారేజీ పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదు రకాల సర్వీసుల్లో మహిళలు 90 శాతం సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. ఓఆర్ గతం కన్నా 60 నుండి 65శాతం వరకు పెరిగిందని అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం సజావుగా సాగుతుందని అన్నారు. దసరా సందర్భంగా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక సర్వీసులు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా సర్వీసులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రానున్న కొద్ది నెలల్లో కొత్తగా మరికొన్ని బస్సులు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త బస్సులు వస్తే మరిన్ని రూట్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను సిబ్బంది, కార్మిక నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డి సామ్రాజ్యం, ఆర్టీసీ జోనల్ ఎగ్జిక్యూటివ్ సురేష్ కుమార్, డిపో మేనేజర్ సునీల్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు, గ్యారేజీ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు


అశోక్‌కుమార్‌ను కలిసిన మండల వైసిపి నేతలు

వైసిపి ఇన్‌ఛార్జిగా అశోక్ కుమార్

ప్రజాశక్తి - సంతమాగులూరు

వైసిపి నియోజకవర్గ నూతన ఇన్‌ఛార్జిగా నియమితులైన చింతలపూడి అశోక్ కుమార్‌ను పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో ఆయన నివాసంలో బుధవారం కలిసి శాలువాలు కప్పి దసరా శుభాకాంక్షలు తెలిపారు. వెల్లలచెరువు గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పోపూరి వెంకయ్య, కేసరి చెన్నారెడ్డి, మారంరెడ్డి ఏడుకొండలురెడ్డి, ఖాదర్ భాష, రావులపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ప్రసన్న, సైదావలి కలిశారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం జానపాడుకు చెందిన అశోక్ కుమార్ వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు.

ఈ-పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

ప్రతి రైతు సాగు చేసిన పంట ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని ఎఒ కె వెంకట కృష్ణ తెలిపారు. పట్టణంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ నెల 30 వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం కంది పంట పరిశీలించి సస్యరక్షణ చర్యలు సూచించారు. కార్యక్రమంలో ఎఇఒ కోటేశ్వరరావు, రేణుక, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు పాల్గొన్నారు. నేడు గోవాడలో శాస్త్రవేత్తలతో కిసాన్ గోష్టి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కోలాటంపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ కట్టా రామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో విద్యార్థులకు స్నేహిత ఐదో రోజుల కార్యక్రమంలో భాగంగా మూడో రోజు పట్టణానికి చెందిన కోలాటం శిక్షణ మాస్టారు మల్లేశ్వరి ఆధ్వర్యంలో కోలాటంపై శిక్షణ మెలుకువలు నేర్పించారు. శిక్షణకు విశేష స్పందన లభించిందని నిర్వాహకులు డాక్టర్ ఎన్ షర్మిలా రాణి, డి రాజశేఖర్ తెలిపారు. మహిళా చట్టాలపై అవగాహన నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వి మోహనరావు తెలిపారు.

ప్రజాశక్తి 5
గురువారం 18 సెప్టెంబర్ 2025

మెగా డీఎస్సీ మేళాకు తరలించేందుకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

డీఎస్సీ 2025 ఉపాధ్యాయులుగా ఎంపికయిన అభ్యర్థుల నియామక పత్రాలు అందించే మెగా డిఎస్సీ మేళాకు శుక్రవారం విజయవాడ తరలించే కార్యక్రమానికి విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. బుధవారం నాడు డిఇఒ ఏ.కిరణ్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ వరప్రసాద్, డిప్యూటీ డిఇఓ చంద్రమౌళేశ్వరావు, ఎంఇఓలు కిషోర్‌బాబు, శివాజీ తదితరులు జిల్లా నుంచి ఎంపికయిన 661 మంది అభ్యర్థులను వారి నివాస ప్రాంతాల నుంచి గురువారం రాత్రికి ఒంగోలు రప్పించి.. ఆ రాత్రి ఇక్కడే బస చేసి 19న మధ్యాహ్నం ఒంటి గంట లోపు విజయవాడకు చేరుకునేందుకు కావలసిన బస, భోజన వసతులు, బస్సులు తదితర అంశాలపై అధికారులు పరిశీలించారు. ఉపాధ్యాయులు 661 తో పాటు మరొకరిని సహాయకులుగా అనుమతిస్తారు. వీరిలో 299 మంది మహిళలు ఉన్నారు. వీరు గురువారం రాత్రి బస చేసేందుకు నగరంలోని సేయింట్ జేవియర్స్, ఆగ్జలేరియం స్కూల్, రామచంద్ర మిషన్ నాలుగు చోట్ల ఏర్పాట్లు చేస్తున్నారు. వీరితో పాటు మహిళలు వస్తే ఈ నాలుగు చోట్ల ఉండాలి. పురుషులు అయితే మిగిలిన పురుష అభ్యర్థులకు ఏర్పాటు చేసిన క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలో వసతి కల్పిస్తారు.



ఎంపీకి అర్జీ ఇస్తున్న పెన్షనర్స్

పెన్షన్ సవరణ చట్టాన్ని ఉపసంహరించే చర్యలు చేపట్టాలి

ఎంపీ మాగుంటకు వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ఆర్థిక బిల్లుతో ప్రవేశపెట్టిన పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరించడానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తూ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డికి విజ్ఞప్తి చేసింది. బుధవారం నాడు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జి.శేషయ్య, సి హెచ్ రాంబాబు నేత్రుత్వంలో నాయకులు ఆయనను కలసి వినతిపత్రం అందజేశారు. ఎంపీని కలిసిన వారిలో సంఘ కోశాధికారి బివి.రావు, టివిఆర్ సుబ్బారావు, సింగరాజు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ, డిఎంహెచ్‌ఒ

బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు రూపొందించిన చెక్ యువర్ హెల్త్ విత్ ఇన్ మినిట్స్ క్యూఆర్ కోడ్ బ్రోచర్‌ను ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి బుధవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఆరోగ్య స్థితిని నిమిషాల్లో తెలుసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ కె వెంకటేశ్వరావు, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బివి సాగర్, గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ షేక్ పీర్ భాషా పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌గా 'వలీసాహెబ్' సేవలు చిరస్మరణీయం

సంతాప సభలో వక్తలు

ప్రజాశక్తి-మార్కాపురం

యర్రగొండపాలెం ప్రాంతంలో ప్రజాశక్తి విలేకరిగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన డాక్టర్ షేక్ వలీసాహెబ్ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. ప్రజాశక్తి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలో డాక్టర్ 'వలీసాహెబ్' సంతాప సభ బుధవారం జరిగింది. ఈ సభకు ప్రజాశక్తి బ్యూరో ఎస్.వి.బ్రహ్మం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వలీసాహెబ్ అందించిన సేవలను స్మరించుకున్నారు. ముందుగా వలీసాహెబ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.ఎల్.వి.ప్రసాదరావు మాట్లాడుతూ అభ్యుదయ భావాలు కలిగిన వలీసాహెచ్ మరణం ఈ ప్రాంత ప్రజలకు, ప్రజాశక్తి పత్రికకు తీరని లోటన్నారు. ప్రజాశక్తిలో వలీసాహెబ్ రాసిన కథనాలన్నీ ప్రజాకోణంలో ఉంటాయన్నారు. వలీసాహెబ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాశక్తి వేదిక ద్వారా శ్రమించారన్నారు. ప్రజల పక్షాన ఎన్నో ఉద్యమాలు కూడా నడిపిన వ్యక్తి వలీసాహెబ్ అన్నారు. జర్నలిస్టుగా రాణిస్తూనే సిపిఎం, ప్రజా సంఘాల బలోపేతానికి కృషి చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజల్లో వలీసాహెబ్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.



వలీసాహెబ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, జర్నలిస్టులు



సంతాప సభలో మాట్లాడుతున్న జాలా అంజయ్య

ప్రజాశక్తి ఒంగోలు బ్యూరో ఎస్.వి.బ్రహ్మం మాట్లాడుతూ వలీసాహెబ్ అకాల మరణం కలిచివేసిందన్నారు. ఎవరైనా సమస్యలపై వస్తే... ఆ సమస్య తనదిగా భావించే వ్యక్తి వలీసాహెబ్ అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు జాలా అంజయ్య మాట్లాడుతూ ప్రజాశక్తి విలేకరిగా వలీసాహెబ్ నూటికి నూరు శాతం న్యాయం చేశారన్నారు. కుమార్తె పెళ్లి రోజు కూడా ప్రజా సమస్యలపై పనిచేశారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నడిపారన్నారు. పేదలకు అండగా నిలిచారన్నారు. ప్రజా సమస్యల్లో ముందుంటున్న వలీసాహెబ్‌పై పోలీస్ కేసులు కూడా నమోదు అయిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో ఎందరో విలేకరులకు వలీసాహెబ్ గురువులా నిలిచిపోయారని కొనియాడారు. వలీసాహెబ్ కుటుంబానికి ఎప్పటికీ తామంతా అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ సంతాప సభలో షణ్ముఖ వెలుగ పత్రిక ఎడిటర్ ఓ.రాధాకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.సోమయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి డి.కె.ఎం.రఫి, ఎపి రైతు సంఘం నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, సిపిఎం యర్రగొండపాలెం మండల కార్యదర్శి టంగుటూరి సత్యనారాయణ, సిపిఎం నాయకులు షేక్ అమీర్‌బాషా, దళిత నాయకుడు మెడబలికి అచ్యుతరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు చీదెళ్ల నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు నంద్యాల పార్థసారధి, కె.నరసింహారావు, సయ్యద్ షాబీర్‌బాష (సర్దార్), యర్రగొండపాలెం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు షేక్ బాజి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య, ప్రజాశక్తి జిల్లా సర్క్యులేషన్ ఇన్‌చార్జి ఎ.బ్రహ్మయ్య, డివిజన్ కోఆర్డినేటర్లు వీరారెడ్డి, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

'పి.యం.ఎ.వై' 2.0 అంగీకార్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పి.యం.ఎ.వై) అర్బన్ 2.0 అంగీకార్ కార్యక్రమంపై ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన పేదల సొంత ఇంటి కల నిజం చేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. సొంత స్థలం ఉన్నవారు, రేషన్ కార్డు కలిగిన వారికి ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు, కేంద్ర ప్రభుత్వం ఒక లక్ష యాభై వేల రూపాయలు విడతల వారీగా అందజేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో సెప్టెంబర్ 4న ప్రారంభించిందన్నారు. ఈ సందర్భంగా పి.ఎం. సూర్యఘర్ , పి.యం స్వనిధి, పి.యం ఆవాస్ యోజన మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్రోచర్‌ను కమిషనర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీహరి, మున్సిపల్ ఆరోగ్యాధికారి వైష్ణవి, శానిటరీ సూపర్‌వైజర్ యస్.పిచ్చయ్య, సి.యల్.టి.సి.లు ఆనంద్, శ్రీనివాస్, కిషోర్, మెప్మా ఆర్పీలు, సీఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

చోరీ కేసులో నిందితురాలు అరెస్టు

తాలూకా పోలీసులకు డీఎస్పీ అభినందన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

చోరీ కేసులో నిందితురాలిని తాలూకా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను బుధవారం నాడు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐ విజయకృష్ణ వెల్లడించారు. కొత్తపట్నం మండలం, ఆలూరుకి చెందిన కొణిదల విజయరాణి(34) కొంతకాలం నుండి ఒంగోలులోని వెంకటేశ్వర కాలనీ నందు నివాసం ఉంటోంది. అప్పులు ఎక్కువగా ఉండటంతో ఎలాగైనా డబ్బులు సంపాదించాలని, అందుకోసం దొంగతనం చేయాలని నిర్ణయించుకుంది. సెప్టెంబర్ 9న ఒంగోలులోని సుజాతనగర్ 3వ లైనుకి చెందిన కమ్మ సుజాత (74) ఇంటికి అద్దెంటి కోసం వెళ్లి.. ఆమె ఇంట్లో ఎవరూ లేకపోవటం గమనించింది. లోపల ఇల్లు చూస్తున్నట్లు వెళ్లి ఆమెను బెడ్ రూమ్ వద్దకి తీసుకెళ్ళింది. ఆమె మెడకి టవల్ చుట్టి ఆమె ఒంటిపై ఉన్న .బంగారు చైన్, రెండు బంగారు గాజులను లాక్కొని పరారయ్యింది. బాధితురాలు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయగా.. బియన్‌యస్ యాక్ట్ 307, 333 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కేసును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒంగోలు తాలుకా సి.ఐ విజయకృష్ణ పర్యవేక్షణలో దర్యాప్తు అధికారి ఎస్ఐ వి.హరిబాబు సహకారంతో దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 17న నిందితురాలిని ఒంగోలు మంగమ్మ కాలేజి వద్ద అరెస్ట్ చేశారు. కేసు ప్రాపర్టీ అయిన ఒక బంగారు చైన్ (49.657 గ్రాములు), రెండు బంగారు గాజులు (17.939 గ్రాములు) రికవరీ చేశారు. తాలుకా సి.ఐ విజయకృష్ణ, ఎస్.ఐ వి.హరిబాబు, వారి సిబ్బందిని ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐలు హరిబాబు, ఫిరోజ్ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ విజయకృష్ణ



మాట్లాడుతున్న కమిషనర్ కె.వెంకటేశ్వరరావు

15 రోజుల పాటు నగరంలో 'స్వచ్ఛతాహి సేవా'

కమిషనర్ కె.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో 15 రోజుల పాటు స్వచ్ఛతాహి సేవ- 2025 కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో ర్యాలీ నిర్వహించారు. తదుపరి నగర పాలక సంస్థ కౌన్సిల్ హాలులో సచివాలయ బాధ్యులు, స్వయం సహాయక గ్రూపులు వారితో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. గాంధీ జయంతి వరకు ప్రతి రోజూ కార్యక్రమాలను నిర్వహిస్తామని కమిషనర్ తెలియజేశారు. ప్రతి రోజూ పట్టణములో వివిధ ప్రాంతాలలో ఉన్న పరిశుభ్రత లక్ష్య యూనిట్లు (సి.టి.యు) ప్రాంతాలను గుర్తించి పూర్తిస్థాయిలో శుభ్రం చేయించడం, పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్స్, మరియు 3 వ శనివారం యస్.ఎ.య్.ఎ కార్యక్రమంలో భాగంగా 4 వేల మొక్కలు నాటే కార్యక్రమం, ప్రజలలో ప్లాస్టిక్ పట్ల అవగాహన కల్గించడం, 25న 'ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' కార్యక్రమాన్ని స్థానిక రాజకీయ నాయకులు, అధికారులతో కలిసి నిర్వహిస్తామని తెలిపారు. 29న "వేస్ట్ టు ఆర్ట్" కార్యక్రమం, అక్టోబరు ఒకటిన స్వచ్ఛతాహి సేవ - 2025, అక్టోబరు 2న ముగింపు కార్యక్రమం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీహరి, అసిస్టెంట్ ఇంజనీర్లు, మున్సిపల్ ఆరోగ్యాధికారితో పాటు శానిటరీ సూపర్‌వైజర్ పిచ్చయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

శ్రీహర్షిణి విద్యా సంస్థల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ పెట్రో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సౌజన్యంతో స్థానిక కర్నూలు రోడ్డులో హనుమాన్ ఫిల్లింగ్ స్టేషన్‌లో బుధవారం పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు శాసనసభ్యులు డిఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎపి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, మండవ మురళీకష్ణ, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, శ్రీ హర్షిణి విద్యా సంస్థల డైరెక్టర్ గోరంట్ల కవిత, శ్రీ హర్షిణి మహిళా ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, శ్రీ సరస్వతి విద్యా సంస్థల అధినేత ఏవి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పర్చూరు ఎంపిడిఒ వెంకటస్వామి

ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని గ్రామాల్లో మాన్సూన్ డ్రైవ్‌లో భాగంగా ప్రత్యేక పారిశుధ్యం చేపట్టాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వెంకట స్వామి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ సమావేశ హాల్లో కార్యదర్శులు, వైద్య ఆరోగ్య సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 17 నుండి అక్టోబర్ 2వరకు నిర్వహించాలని చెప్పారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ ఎంపిడిఒ కోసనా సత్యనారాయణ, కార్యదర్శులు పాల్గొన్నారు.


విజేతలను ప్రకటిస్తున్న ఎంఈఓ దేవరాజ్

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల స్థాయిలో 'విద్యా వారధి' అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు బుధవారం నిర్వహించారు. పోటీల్లో ఆయా పాఠశాలల నుండి విద్యార్థులు విజేతలుగా ఎంపికయ్యారు. వక్తృత్వంలో ప్రథమ స్థానంలో టిఎం రావు ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని కెవి ప్రణీత సాయి, ద్వితీయ స్థానంలో సూరేపల్లి విపి అండ్ జిఎస్ఎం పాఠశాల విద్యార్థిని డి యామినీలత, తృతీయ స్థానంలో సూరేపల్లి పాఠశాల విద్యార్థిని వై మౌనిక, వ్యాసరచన పోటీల్లో ప్రథమ స్థానంలో టిఎం రావు ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ యాసీన, ద్వితీయ స్థానంలో సూర్య పల్లి విద్యార్థిని సిహెచ్ స్వరూప, తృతీయ స్థానంలో ఎం అక్షయ విజేతలుగా నిలిచారు. సూర్యపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసశర్మ, టిఎం రావు పాఠశాల హెచ్‌ఎం సి రామకోటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఎంఇఒ

విజేతలుగా పందిళ్ళపల్లి విద్యార్థులు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వ్యాసరచన, డిబేటు పోటీలు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు, ఆంగ్ల ఉపాధ్యాయులు పి పద్మ, పెండెం పోతురాజు బుధవారం నిర్వహించారు. వేటపాలెం బిబిహెచ్, పందిళ్ళపల్లి, దేశాయిపేట ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఒక్కొక్క పోటీకి ముగ్గురు చొప్పున గ్రూపులుగా ఏర్పడి ఉమ్మడిగా పాల్గొనగా రెండు పోటీల్లో పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచారు. విజేతలకు హెచ్‌ఎం దేవరకొండ సరోజిని, కె సోమశేఖర్ అభినందనలు తెలిపారు.

ప్రాథమిక స్థాయి నుండే హిందీ..

ప్రజాశక్తి - పర్చూరు


ప్రాథమిక స్థాయి నుంచే హిందీ భాష ప్రవేశపెట్టాలని హిందీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు హనుమంత రావు కోరారు. ప్రాథమిక స్థాయి నుంచి హిందీ భాషను ప్రవేశపెట్టి పండితులను నియమించి హిందీ భాషాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు.

చిన్నారుల సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు తల్లి ప్రేమను పంచుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న పౌష్టికాహారాన్ని అందించి చిన్నారులను మరింత ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. ప్రభుత్వ వైద్యశాల్లో ఐసిడిఎస్ పిడి రాధా మాధవి, సిడిపిఒ ఎన్ లక్ష్మీపార్వతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ పరిశీలించారు. పిల్లలకు అందించే ఆహారం, వృద్ధులు తీసుకోవాల్సిన ఆహార పదార్థాల వివరాలు తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు అభివృద్ధి దిశగా పనిచేయాలని అన్నారు. చిన్నారులపై శ్రద్ధ వహించాలని అన్నారు.

వేమూరు : మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డాక్టర్ జరీనా పర్వీన్ సూచించారు. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు.


మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్ కుమార్

యద్దనపూడి : మండలంలోని తనుబుద్ధివారిపాలెంలో శిశువులు, చిన్న పిల్లలకు తల్లిపాలు ఏ విధంగా పట్టాలి, చిన్న పిల్లలకు ఫీడింగ్ అందించడం వంటి పద్ధతులు వివరిస్తూ పోషణకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, ఎఎన్ఎం సరిత, మరియమ్మ, ఎంఎల్‌హెచ్ పి సుకన్య, టీచర్ సిహెచ్ రాజేశ్వరి, ఎ అనురాధ, వి అశ్విని, ఎ రేవతి పాల్గొన్నారు.

కర్లపాలెం : ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యవంతం చేయటమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ అన్నారు. స్థానిక పిహెచ్‌సి ఆవరణలో స్వశక్తి పరివార్ అభియాన్ నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దారు షాకీర్ పాషా, సర్పంచ్ నక్కా లలిత కుమారి, సూపరింటెండెంట్ రజని పాల్గొన్నారు.

వేటపాలెం : పోషణ మాసోత్సవ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం రాజేష్ బాబు, సిడిపిఒ టి ఝాన్సీ, డాక్టర్ స్వాతి కిరణ్, డాక్టర్ హర్షవర్ధన్, ఎంఇఒ జెవి సుబ్బయ్య, సిహెచ్ఓ దయామణి, ఎస్టీయూపీ ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ అరుణ మాట్లాడారు. పౌష్టికాహారం తీసుకోవాలని బాలింతలు, గర్భిణీలు, బాలికలకు సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పుష్పవల్లి, శివజ్యోతి, హెల్త్ సుధాకర్, మార్తమ్మ పాల్గొన్నారు

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - కొల్లూరు

ఉచిత బస్సు ప్రయాణం వలన నష్టపోతున్న ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఆటో, క్యాబ్, టాటా ఏసీ, ట్రాన్స్‌పోర్ట్ రాష్ట్ర కార్మిక సంఘం పిలుపు మేరకు ఈనెల 18న విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. రాష్ట్రంలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న రవాణా రంగం కార్మికుల పట్ల ప్రభుత్వం ఏ మాత్రం కనికరం చూపించడం లేదని సిఐటియు నాయకులు బొనిగల సుబ్బారావు అన్నారు. ఉద్యోగాలు లేక ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఆటో కార్మికులుగా మారుతున్నారని అన్నారు. ప్రైవేట్ ఫైనాన్స్ దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని ఆటోలు కొనుగోలు చేసి అప్పులు తీర్చలేక, కుటుంబాలు పోషించలేక ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పంగులూరు

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు పి సింగారావుకు విఆర్‌ఎలు బుధవారం వినతి పత్రం అందజేశారు. విఆర్‌ఎలకు పే స్కేలు అమలు చేయాలని, నామినీలను విఆర్‌ఎలుగా నియమించాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని విఆర్‌ఎల సంఘం పిలుపుమేరకు వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్షులు కవలా వీరయ్య, ఉపాధ్యక్షులు మూల విశాల భాగ్యలక్ష్మి, కార్యదర్శి ఎడ్లూరి ప్రవీణ్, వినయ్ కుమార్, విజయ్, నరసింహారావు పాల్గొన్నారు.


తహశీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న వీఆర్‌ఎలు

'కూటమి'లో కలహాలు

జెఎస్‌పి నాయకులను విస్మరించారని ఆవేదన


ప్రజాశక్తి - వేమూరు

నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మిత్ర పక్షాలుగా ఉన్న జనసేన, బిజెపి నాయకులకు సముచిత స్థానం లభించడం లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. మరో మారు విస్తృత రూపం దాల్చినట్లు రాజకీయ వర్గాల విశ్లేషణ. కూటమి ప్రభుత్వంలో జనసేన, బిజెపి నాయకులను కూడా ప్రభుత్వ కార్యకలాపాలకు ఆహ్వానించాలని, వారికి కూడా తగిన స్థానం కల్పించాలని అధినాయకత్వం సూచిస్తున్నప్పటికీ నెరవేర్చటంలో స్థానిక నాయకత్వం అశ్రద్ధ వహిస్తుందని జనసేన, బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో ఉన్నత పదవుల్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్న జనసేన, బిజెపి నాయకులకు కనీసం సమాచారం ఇవ్వకుండా రాజకీయ, ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించడం పట్ల ఆయా పార్టీల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సైతం కూటమిలోని తెలుగుదేశం నాయకులు విస్మరించడం పట్ల జనసేన నాయకులు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. జనసేన కీలకనేత అనుభవజ్ఞుడు నాదెండ్ల మనోహర్ నిర్వహిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సమాచారాన్ని జనసేన నాయకులకు ఇవ్వడంలేదని జనసేన నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనసేన నేతలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు, టిడిపి అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో మీడియా ముందుకు వచ్చినట్లు స్పష్టం చేశారు.

శక్తి యాప్‌తో మహిళలకు తక్షణ సాయం

ప్రజాశక్తి - చీరాల

అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణసాయం అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్‌ను ప్రతిష్టాత్మకంగా రూపొందించిందని సిఐ సుబ్బారావు అన్నారు. శక్తి బృందం బుధవారం అవగాహన కల్పించారు. ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు డీఎస్పీ మొయిన్ ఆధ్వర్యంలో సాల్మాన్ సెంటర్ పంచాయతీ పోలేరమ్మ దేవస్థానం సమీపంలోని ఎన్‌పీఆర్ విద్యా స్కూల్‌లో ప్రత్యేక అవగాహన కల్పించారు. ఎస్ఐ ఎ హరిబాబు, కానిస్టేబుల్ కె సుబ్బారావు, స్కూల్ హెచ్‌ఎం షైక్ అల్లీ సాహెబ్, డైరెక్టర్ ఎన్ ప్రకాశరావు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ సుబ్బారావు



మాట్లాడుతున్న ఇసిఇ హెచ్‌ఒడి రాజేంద్రప్రసాద్

చిప్ డిజైనింగ్‌పై వర్క్‌షాపు

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులకు చిప్ డిజైనింగ్‌పై వర్క్ షాపు ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఇసిఇ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో 17నుండి బిటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వర్క్ షాపు ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ కె జగదీశ్ బాబు తెలిపారు. ఇసిఇ విభాగాధిపతి డి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి ఎం ఉమా మహేశ్వరరావు, డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు, మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, ఎన్‌వి రాఘవస్వామి, ఎస్ రవీంద్ర, ఎస్ సాయి సందీప్, జి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎనిమిది మందికి పిచ్చికుక్క కాటు

ప్రజాశక్తి - పర్చూరు

పర్చూరులో పిచ్చికుక్క కాటుకు 8మంది గురి అయ్యారు. వారిలో చిన్నపిల్లలు 5 పెద్దవాళ్ళు, 3గురు, పశువులను కూడా గాయపర్చింది. కనుక గ్రామంలో పిచ్చి కుక్క, వీధి కుక్కలు ఎక్కువగా ఉన్న కారణంగా వాటిని పట్టించి దూరంగా వదిలేయమని, ప్రజలకు హానికరం లేకుండా చూడమని కార్యదర్శి ఎ మస్తానరావుకు అర్జీ ఇచ్చారు. కార్యక్రమంలో మల్ల శ్రీను, కోట శ్రీనివాసరావు, యద్దనపూడి హరిప్రసాద్, లంకా శివ, రావువారి ప్రసాద్, తులసి రాజేష్, పేర్ని హరి పాల్గొన్నారు.

సెలవు ప్రకటించడం హర్షణీయం

ప్రజాశక్తి - అద్దంకి

విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ సందర్భంగా దారు శిల్పంతో తయారు చేసిన విశ్వకర్మ విగ్రహానికి దారు శిల్పి ఏలూరి వీర బ్రహ్మాచారి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి మాట్లాడారు. విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించినందుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు గొట్టి పాటి రవి కుమార్, డోల బాల వీరాంజనేయ స్వామికి అభినందనలు తెలిపారు. శ్రీనివాసాచారి, పొన్నపల్లి బ్రహ్మానందం, ఫొన్నపల్లి మల్లికార్జున, బొగ్గవర వెంకటేశ్వర్లు, గొల్లపాటి గోవింద పాల్గొన్నారు.

'చేనేత' పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత సహకార సంఘాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ డిమాండ్ చేశారు. స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ఏపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు, కె వీర మోహనరావు, వి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

పేదలకు కార్పొరేట్ వైద్యమే లక్ష్యం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అనారోగ్యంకు గురైన పేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలనే లక్ష్యంతో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సిఎం చంద్రబాబు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపన్న హస్తం అందిస్తున్నారని శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. ఇసుక దర్శిలోని తన క్యాంపు కార్యాలయంలో180 మంది లబ్ధిదారులకు రూ.1,3,31200 విలువైన చెక్కులు బుధవారం అందజేశారు.

గురుకుల పాఠశాలలో చెట్ల నరికివేత

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని కావూరు వినయాశ్రమంలోని బాలికల గురుకుల పాఠశాల్లో చెట్లు నరికి వేశారు. దీనిపై స్థానికులు కొందరు పోలీసులు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడారు. ఇటీవల జరిగిన పాఠశాల తనిఖీల్లో ప్రమాద కరంగా ఉన్నాయని, కరెంటు తీగలపై పడుతున్నాయని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెట్ల కొమ్మలు తొలగించామని తెలిపారు. స్థానికులు మాత్రం చెట్లను అమ్ముకున్నారని, దీనిపై విచారణ జరిపించాలని ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం. తొలగించిన చెట్లను పోలీసు సిబ్బంది పరిశీలించారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

ఆడబిడ్డల ఆరోగ్యం కోసమే 'స్వస్థ్ నారీ సశక్త్'

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఆడబిడ్డల ఆరోగ్యం కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రోగులను ఆప్యాయంగా పలకరించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు.

యద్దనపూడి : స్థానిక పిహెచ్‌సి ఆవరణలో నారీ శక్తి అభియాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. వైద్యాధికారి డాక్టర్ హర్ష మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఆయుర్వేద వైద్యాధికారిణి సౌమ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఏ చిన్న సమస్య వచ్చిన అనంతవరం ఆయుర్వేద వైద్యశాలకు వచ్చి చూయించు కోవాలని అన్నారు ఆయుర్వేద మందులు ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయని, బలమైన మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ రాజశేఖర్, ఎఎన్ఎం ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

పర్చూరు : మండల కేంద్రమైన పర్చూరు క్లస్టర్ హెల్త్ సెంటర్లో స్వస్థ నారి శక్త్ పరివార్ అభియాన్ క్రింద వైద్య శిబిరాన్ని ప్రారంభించినట్లు సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య తెలిపారు. 120 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ మహేశ్వరరావు, డాక్టర్ సత్యదీప్తి, డాక్టర్ ఆలీ, డాక్టర్ అరుణ్ కుమార్, అభివృద్ధి కమిటీ సభ్యులు ఎం హరి ప్రసాదు, బ్రహ్మం పాల్గొన్నారు.

రేపల్లె : మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కొలసాని పృథ్విశ్రీ గణేష్ కోరారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పారదర్శకత కోసమే స్మార్ట్ కార్డులు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకంగా ప్రజలకు సరుకులు పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ రైస్ కార్డు అందుబాటులోకి తీసుకువచ్చిందని శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మండలంలోని వలపర్ల ప్రజలకు ఆయన స్మార్ట్ కార్డులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని అన్నారు. వలపర్లలో 2992 స్మార్ట్ రైస్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 1700 మంది పెన్షన్ తీసుకుంటున్నారని తెలిపారు. ప్రతినెల పెన్షన్ రూపంలో రూ. 60.68 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు.

యద్దనపూడి : స్థానిక ఎంపిడిఓ కార్యాలయములో రేషన్ లబ్దిదారులకు స్మార్ట్ స్మార్ట్ రేషన్ కార్డులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు కె రవికుమార్, ఎండిఓ జావేద్ మాట్లాడుతూ ప్రభుత్వం సాంకేతిక విధానాన్ని అమలు చేస్తుందని అన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

పర్చూరు : మండల కేంద్రమైన పర్చూరులో తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎపి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి అధ్యక్షుడు షేక్ సంశుద్దీన్, డైరెక్టర్ కారుమంచి కృష్ణ, అడపాల కృష్ణ, కొండ్రగుంట శివ, కొల్లా శివరాం ప్రసాద్, శ్రీరాం వెంకట సుబ్బారావు, తేజ హరిప్రసాద్, ఆకుల శ్రీనివాసరావు, తహశీల్దారు బ్రహ్మయ్య, విఆర్ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో దొంగల ముఠా

ప్రజాశక్తి - అద్దంకి

గొర్రెలు దొంగతనాలకు పాల్పడే దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు చీరాల డిఎస్పి మొయిన్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో జరిగిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మండలంలోని కాకానిపాలెం రామాలయం గుడి ప్రక్కన, గుర్రం వారిపాలెం, కుంకలమర్రు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. కుంకలమర్రుకు చెందిన చీదరబోయిన రాజేందర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఒక ముఠా ఏర్పాటు చేసుకొని అతని స్నేహితుడు మస్తానని వలి, కారంచేడుకు చెందిన మైలా మణికంఠ, మార్టూరుకు చెందిన పిన్నిబోయిన శ్రీనివాసరావు కలిసి 28 గొర్రెలను వారి కారులో అపహరించుకొని వెళ్లినట్లు తేలిందని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు దొంగతనం కేసును చీరాల డిఎస్పి మోయిన్ ఆధ్వర్యంలో సీఐ ఆరాధ్యుల సుబ్బరాజు సారథ్యంలో స్థానిక స్టేషన్ సిబ్బంది బి వసంతరావు, ఎఎస్ఐ జి అంకమ్మరావు, వి బ్రహ్మయ్యతో ప్రత్యేక బంధాన్ని ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానం వినియో గించి దొంగల ముఠాను అరెస్టు చేశామని తెలిపారు. వీరి వద్ద నుండి రూ.3,72 లక్షల విలువచేసి 21 గొర్రెలు, 4పొట్టేళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్ఐ ఎన్ నరసింహ, ఎఎస్ఐ ఏడుకొండలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్పి ఎండి మోయిన్

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

ప్రజాశక్తి - చీరాల

వేటపాలెం మండలం జబ్బార్ కాలనీ, వేటపాలెంకు చెందిన ఇద్దరు 10వ తరగతి విద్యార్థులు ద్విచక్ర వాహనంపై గ్రౌండ్లో వ్యాయామం చేసి ఇంటికి వెళ్లేక్రమంలో ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ ద్విచక్ర వాహనం వేగాన్ని నియంత్రించలేక ప్రమాదవశాత్తు అదుపుతప్పి రోడ్డు వెంట ఉన్న కరెంట్ స్తంభాన్ని వేగంగా ఢీ కొట్టారు. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న కొమ్ము జయదీప్ అనే విద్యార్థి మెఖంకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితికి చేరుకొనగ వెనక ఉన్న మరో విద్యార్థికి స్వల్ప గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. కొమ్ము జయదీప్ అనే విద్యార్థి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వైద్యులు గుంటూరు తరలించారు. ఔట్ పోస్టు పోలీసులు క్షతగాత్రుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోషకాహారం ద్వారా ఆరోగ్య సంరక్షణ



పంగులూరులో పోషకాహార మాసోత్సవాల దృశ్యం

ప్రజాశక్తి - పంగులూరు

పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవచ్చని ఐసిడిఎస్ కొరిశపాడు ప్రాజెక్టు సిడిపిఓ ఎలిజిబెత్ రాణి అన్నారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని ముప్పవరం సెక్టార్లోని రామకూరు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహారం తీసుకోవాలని అన్నారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన శిశువులకు జన్మనివ్వవచ్చని, పిల్లలు ఆరోగ్యంగా పుడితే వారి ఎదుగుదల, తెలివితేటలు, ఆరోగ్యం బాగుంటాయని అన్నారు. తల్లులు, బాలింతలు, గర్భవతులు ఆహారంలో ఎక్కువగా కూరగాయలు, పండ్లు తీసుకోవాలని చెప్పారు. సూపర్వైజర్ పద్మజ, అంగన్‌వాడీ కార్యకర్తలు అనురాధ, అరుణ, తులసి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో భట్టిప్రోలు సెక్టార్‌లో రాష్ట్రీయ పోషణ మాసం నిర్వహించారు. ఎంపీపీ డివి లలిత కుమారి, జడ్పిటిసిటి ఉదయ్ భాస్కరి మాట్లాడారు. రక్తహీనత నివారణపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోషణ లోపిస్తే శిశువుల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని అన్నారు. అందువల్ల సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణి స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి దారా కిరణ్మయి, మెడికల్ ఆఫీసర్, సిడిపిఓ ఎ లక్ష్మీదేవి, సూపర్వైజర్ బి సంపూర్ణ పాల్గొన్నారు.



భట్టిప్రోలులో గర్భిణీలకు సీమంతం చేస్తున్న దృశ్యం



కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

కరాటేలో ఢిల్లీ స్కూల్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. కర్నూలులో నిర్వహించిన జికెఎంఎ 12వ జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ చాటుకుని అద్భుత విజయాన్ని సాధించారు. విద్యార్థులు 10 పతకాలు గెలుచుకున్నారు. పాఠశాల విద్యార్థులు అరవింద్ జోవినా బంగారు పతకం దక్కించుకోగా అనన్య, నమస్వి వెండి పతకాలు గెలుచుకున్నారు. రేవంత్, మోహన్ గౌతమ్, తౌఫిక్, ప్రద్యున్, రామ్ వరెన్య, సహస్ర రజిత పతకం సాధించారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఏడుకొండలరెడ్డి అభినందించారు.

విద్యుత్ ఎఈగా రాఘవేంద్రరావు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విద్యుత్తు ఎఇగా బి రాఘవేంద్రరావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇన్చార్జి ఎఇగా పనిచేసిన శాంత లక్ష్మి పదోన్నతిపై బదలీ కాగా కొన్ని రోజులుగా ఏఈ లేకపోవడంతో సిబ్బంది కార్యకలాపాలు నిర్వహించారు. రేపల్లె విద్యుత్ సబ్ ఇంజనీరుగా పనిచేస్తున్న రాఘవేంద్రరావు ఏఈగా ఉన్నతాధికారులు నియమించారు.

నానో యూరియాపై అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని అరవపల్లి, నల్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎఓ ఎ మహేష్ బాబు నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ సుమంత్, వివిఎ సుధీర్ పాల్గొన్నారు.

'ప్రత్యేక పారిశుధ్యం' నిర్వహణ

ప్రజాశక్తి - అద్దంకి

స్వచ్ఛత హీ సేవలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు వివిధ శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిషనర్ రవీంద్ర తెలిపారు. దీనిలో భాగంగా చెత్త తొలగింపు, కాలువల శుభ్రపరిచే పనులు నిర్వహించారు. స్వచంద్ర డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండలంలోని పాత మాగులూరు లో సర్పంచి జిర్రా విజయబాబు కూటమి నాయకులతో కలిసి జలజీవన్ మిషన్ పనులు కొబ్బరి కాయ కొట్టి బుధవారం ప్రారంభిం చారు. రూ.కోటితో పనులతో ప్రతి ఇంటికి కుళాయి బిగించి త్రాగునీరు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నా మని అన్నారు. గ్రామంలోని 12 వందల కుటుంబాలకు కుళాయి ద్వారా త్రాగునీరు అందిస్తామ న్నారు. కార్యక్రమంలో చల్లా బ్రహ్మ రావు, జనసేన నాయకులు చల్లా కృష్ణ పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

అసంక్రమిత వ్యాధులు రాకుండా

మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అసంక్రమిత వ్యాధులు రాకుండా మహిళలు ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఏరియా హాస్పిటల్‌లో స్వస్థనారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ , శాసనసభ్యులు వేగేశననరేంద్ర వర్మ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం క్రింద 18 సంవత్సరాలు నిండిన మహిళలందరూ తప్పనిసరిగా క్యాన్సర్ స్కీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వా లు ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్2వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ వైద్యశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ఆశా వర్క ర్లు, ఎ. ఎన్. ఎం.లు ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ పరీక్షల పై అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాలని ఆయన చెప్పారు. వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచన మేరకు మందులు వాడుకోవాలని ఆయన చెప్పారు. మహిళలు అవసరం ఉన్న లేకపోయినా కూడా క్యాన్సర్ వైద్య పరీక్షలు



మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

చేయించు కోవాలని ఆయన సూచించారు. బాపట్ల జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏరియా హాస్పిటల్ లో వార్డులను ఓపి విభాగాన్ని పరిశీలించారు. ఏరియా హాస్పిటల్ లో రోగులతో మాట్లాడి వాళ్ళ సమస్యలను తెలుసుకున్నారు. బాపట్ల శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళల కోసం అన్ని స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిసిహెచ్ ఎస్ డాక్టర్ పద్మావతి, సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దార్థ,డిఐవో డాక్టర్ రత్న మనోహర్, డిసిఎస్ డాక్టర్ ప్రవీణ్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయటం

చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వీటితో మానసిక, శారీరక ఎదుగుదల లేకుండా తల్లికి ప్రాణాపాయం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ ఏ.భారతి ఆదేశాల మేరకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వివిధ తరగతులకు చెందిన మత పెద్దలకు బుధవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా షేక్ ఇబ్రహీం షరీఫ్ మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని దిశగా సమాజం ముందుకు పోవాలని ప్రతి ఒక్కరూ వాటిపై సంబంధిత ప్రభుత్వ శాఖలకు తెలియజేసి వివాహం జరగకుండా చూడాలన్నారు. జిల్లా, మండల స్థాయిలో ఇటువంటి కార్యక్రమాలు విస్తతంగా నిర్వహిస్తున్నామన్నారు. జువనైల్ బోర్డు లీగల్ ఆఫీసర్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ తరపున ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్త క్షేత్రస్థాయిలో బాల్య వివాహాలపై వివరాలు సేకరించి సంబంధిత వర్గాలకు అందజేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పలువురు పూజార్లు, పాస్టర్లు, ముల్లాలు పాల్గొన్నారు.

బర్లీ పొగాకు కొనుగోలు వేగంగా జరగాలి

కలెక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో అంతరాయం లేకుండా అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాపట్ల పట్టణంలోని వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. బ్లాక్ బర్లీ పొగాకు రైతులను ఆదుకోడానికే ప్రభుత్వం ముందుకు వచ్చిందని కలెక్టర్ చెప్పారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలో ఎంతమంది రైతులు, ఎంత పంట సాగు చేశారో ఆరా తీశారు. మన జిల్లాలో గోదామల సంఖ్య, వాటిలో నిల్వ సామర్థ్యం, ప్రస్తుతం కొనుగోలు చేసిన పొగాకు నిల్వలపై సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. నిల్వ సామర్థ్యం లేకపోతే పొరుగు జిల్లాలకు వాటిని పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 7,788 మంది రైతుల నుంచి 12వేల మెట్రిక్ టన్నుల పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. మరో 1,600 మెట్రిక్ టన్నుల పొగాకును రైతుల నుంచి కొనుగోలు చేయాల్సి ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన పొగాకును ఆయా గోదాములలో భద్రపరచడంపై సంతప్తిని వ్యక్తం చేశారు. రైతుల నుంచి కొనుగోలు చేయాల్సిన పొగాకు కొరకు గోదాముల కొరత, నిల్వ సామర్థ్యంపై ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన సూచించారు. ఎప్పటికప్పుడు పొగాకు కొనుగోళ్లపై పర్యవేక్షణ ఉండాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఆయన వెంట మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ,, ఆర్డీవో పి.గ్లోరియా, తహసిల్దార్ సలీమా తదితరులు ఉన్నారు.

యూరియా కొరత లేదు

బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో పంటల సాగు చేసిన రైతులు అందరికి యూరియా కొరత లేకుండా పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం రాత్రి సచివాలయంలో లోని రెండవ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్ లో బాపట్ల జిల్లా లో రైతులకు యూరియా పంపిణీ కి సంబంధించి జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారధి, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్,విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్ లు సమీక్ష చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సమీక్ష సమావేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు జిల్లా, మండలాల వారిగా యూరియా పంపిణీ కి సంబంధించి మంత్రులకు వివరించారు.ప్రతి వారం యూరియా ఎంత అవసరం అవుతుందో దాని ప్రకారంగా మండలాల వారిగా రైతుల ఆధార్ అను సంధానంతో జిల్లాలో రైతులకు అవసరమైన యూరియా పంపిణీకి చేస్తున్నామని మంత్రులకు వివరించారు. మంత్రులు మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో సమానంగా యూరియా ను పంపిణీ చేయాలని, పంట సాగు చేసిన ప్రతి రైతు కు యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల యం పి.తెన్నేటి కష్ణ ప్రసాద్ బాపట్ల,చీరాల,పర్చూరు ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్ర వర్మ రాజు, మద్దులూరి మాల కొండయ్య,ఏలూరి సాంబశివరావు, బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ ఏ ఏ డి అన్నపూర్ణ, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ యం.కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సరిపడా యూరియాను పంపిణీ చేస్తాం

రైతుల పెట్టిన పంటలకు సరిపడా యూరియాను వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లా లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాలు, పి ఏ సి ఎస్ కేంద్రాల 15 ద్వారా 186 మెట్రిక్ టన్నుల యూరియా ను 1,281 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 486 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

విశ్వకర్మ సిద్ధాంతాలను పాటించాలి: కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రతి మానవాళి విశ్వకర్మ సిద్ధాంతాలను పాటిస్తూ ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో విశ్వకర్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, బాపట్ల శాసనసభ్యులు వేగేశిన నరేంద్ర వర్మ రాజు కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ సిద్ధాంతాలను పాటిస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఏ యుగంలోనైనా విశ్వకర్మ వారి కషి నుండి దేశం



విశ్వకర్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

ముందుకు వెళుతుందని, రాష్ట్రాల అభివద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. విశ్వకర్మ కుల వత్తులు చేసే వారికి బ్యాంకు రుణాలు అందజేసి, వారి అభివద్ధికి సహాయ సహకారాలు అందజేస్తామని, ఈ అవకాశాన్ని విశ్వకర్మ కుల వత్తుల వారు అందిపుచ్చుకొని అభివద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశిన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ విశ్వకర్మ సంఘ సభ్యులకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో విశ్వకర్మ కులస్తులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా వారి అభివద్ధికి సహాయపడతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, రేపల్లె సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి శివ నాగేశ్వరరావు,జిల్లా అధికారులు, విశ్వకర్మ సంఘ నాయకులు పాల్గొన్నారు.

● పడితే అంతే.!



ఒంగోలు, కర్నూలురోడ్డులోని క్విస్ స్కూల్ వద్ద రోడ్డు పక్కన ఉన్న పెద్ద గుంత ప్రమాదకరంగా ఉంది. అటు వైపుగా వెళ్లే వాహనచోదకులు, పాదచారులు రాత్రుళ్ల సమయాల్లో సరిగా కనిపించక ఆ గొయ్యిలో పడుతున్నారు. ఇప్పటికే ఆ గొయ్యిలో పడి పలువురు గాయపడ్డారు. అధికారులు ఆ గొయ్యి పూడ్చాలని వాహనచోదకులు కోరుతున్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు సబర్బన్

ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో

ఈ-ఆఫీస్ ఫైల్స్ విధానం అవసరం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వ కార్యాలయాలన్నిటిలో ఇ-ఆఫీస్ ఫైల్స్ విధానం అమలులోకి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారదర్శకత కొరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి దస్త్రాన్ని ఆన్ లైన్ లో ఉంచాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. డ్వామా కార్యాలయంలో అత్యధికంగా దస్త్రాలు టేబుల్స్ పైనే ఉండడంపై ఆయన ప్రశ్నించారు. మరోసారి పునరావతం కారాదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి కలెక్టర్ కు వచ్చే ప్రతి దస్త్రం ఇ-ఆఫీస్ ఫైల్స్ విధానంలోనే రావాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలలో కాగితం దస్త్రాలు కనిపించరాదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేశారు. పారిశుధ్యంపై అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలోకి మారిన జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం నూతన భవనాన్ని పరిశీలించారు. సౌకర్యాలు, సిబ్బందికి మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. నైపుణ్యాభివద్ధి సంస్థ జిల్లా కార్యాలయం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయం, జిల్లా ఆడిట్ కార్యాలయం, జిల్లా సహకార శాఖ, జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, పంచాయతీ శాఖ, మత్స్య, అగ్ని మాపక, గహ నిర్మాణ శాఖల కార్యాలయాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఉప కలెక్టర్ లవన్న తదితరులు ఉన్నారు.

సిఎం దృష్టికి మెకానిక్స్ సమస్యలు

ఉత్సాహంగా టూవీలర్స్ మెకానిక్స్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో మెకానిక్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు హామీ ఇచ్చారు. ఒంగోలు షాదీఖానా భవనంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ టువీలర్స్ మెకానిక్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాయనేని ధర్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మెకానిక్స్, వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లాలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. మెకానిక్స్, వర్కర్ల సమస్యలపై అసెంబ్లీ సమావేశాలలో చర్చించిన విషయాన్ని ఎమ్మెల్యే దామచర్ల గుర్తు చేశారు. మెకానిక్స్, వర్కర్లను అసంఘటిత రంగ కార్మికులకు గుర్తించే విషయమై ప్రభుత్వంతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా వాహన మిత్ర పథకంలో రూ.15 వేలు అందజేస్తున్నారన్నారు. టువీలర్స్ మెకా నిక్స్, వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుతో కలసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎపి టువీలర్స్ మెకానిక్స్, వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాయనేని ధర్మ మాట్లాడుతూ మెకానిక్స్, వర్కర్స్ కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, వారిని అసంఘటిత రంగ కార్మికులుగా గుర్తించాలన్నారు. అనంతరం ఎపి టువీలర్స్ మెకానిక్స్, వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా దాయనేని ధర్మ, ప్రధాన కార్యదర్శిగా జి.రామకృష్ణ (విజయనగరం)ను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, కంది రవిశంకర్, కమ్మవారి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బండారుమదన్ పాల్గొన్నారు.